
బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఠాకూర్ జీవన్‌సింగ్


జియాగూడలో బీజేపీ కార్వాన్ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్


కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీలాగోపాల్‌రెడ్డి


మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్


రికాబ్‌గంజ్ వస్త్రాల మార్కెట్‌లో...


ప్రొబెల్ స్కూల్‌లో...


చార్మినార్ వద్ద...


రాజేంద్రనగర్ నియోజకవర్గంలో...


చందానగర్‌లో...


చార్మినార్ నియోజకవర్గంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

# నగరంలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**యూసుఫ్‌గూడ, జనవరి 26, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణా త్యాగాలు చేసిన ప్రతి ఒక్కరిని ఆదర్శంగా తీసుకోవాలని జుబ్లిహిల్స్ మాజీ శాసనసభ్యులు పి.విష్ణు వర్ధన్‌రెడ్డి అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవంలో భాగంగా బోరబండ చౌరస్తాలో స్థానిక కాంగ్రెస్ నాయకులు ఏర్పాటుచేసిన జాతీయ జెండాను పివిఆర్ పాల్గొని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కబీర్, బి.అశోక్, ధనవీర్, అమర్, తదితరులు పాల్గొన్నారు.

**జవహర్‌నగర్‌లో...**

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వెంగళరావు నగర్, జవహర్‌నగర్‌లోని పిజెఆర్ కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ పథాకాన్ని డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు బిట్ల సుశీల్ కుమార్, జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వెంకటస్వామి, మక్బుల్, వెంకట్, వీరు, అహ్మద్, పాల్గొన్నారు.

**గాయత్రి నగర్‌లో విజ్ఞాన జ్యోతి పాఠశాలలో**

**యూసుఫ్‌గూడ, జనవరి 26, ప్రభాతవార్త :** విద్యార్థులకు చదువుతో పాటు దేశ చరిత్రను దేశంకోసం పోరాడిన వీరుల గాథలను వివరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు.గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గాయత్రినగర్‌లోని విజ్ఞాన జ్యోతి పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంస పత్రాలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కార్పొరేటర్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి, ఇస్మాయేల్, దుర్గ, రమేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డివిజన్ పరిదిలోని వివేకానంద నగర్ పర్వత్‌నగర్, తులసీనగర్, లక్ష్మీనగర్, రామారావునగర్, తదితర బస్తీలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**మెహిదీపట్నంలో...**

**మెహిదీపట్నం, జనవరి 26, ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం కార్వాన్ నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బస్తీలు, కాలనీలు, ప్రధాన కూడళ్లతో పాటు స్థానిక పార్టీ కార్యాలయాల వద్ద ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. గోల్కొండ, చోటిచౌకి, నానల్‌నగర్, లంగర్ హౌస్, కార్వాన్‌లో నిర్వహించిన వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేయగా బీఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్‌సింగ్ లంగర్‌హౌస్‌లోని పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. అదే విధంగా బీజేపీ కార్వాన్ నియోజవకర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ జియాగూడ డివిజన్‌లో జాతీయ జెండాను ఎగుర వేసి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో కార్పొరేట్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో...**

**నిజాంపేట్, జనవరి 26 ప్రభాతవార్త:** కుతు బ్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి కార్పొరేషన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ విధుల్లో ఉత్తమ సేవలందించిన ఆయా విభాగాల ఉద్యోగులను సత్కరించి అవార్డులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, ఎన్ఎంసీ ఉన్న తాధికారులు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ నాయకులు, ఎన్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

**హైదరాబాద్ పాతబస్తీలో...**

**చార్మినార్, జనవరి 26 ప్రభాతవార్త :** హైదరాబాద్ పాత నగరంలోని పలు ప్రాంతాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల మువ్వన్నెల జెండా రెపరెప లాడింది.మదీనా సమీపంలోని మహ్మద్ క్యాప్ మార్ట్ వద్ద జరిగిన 74వ గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముంతాజ్ అహ్మద్‌ఖాన్ జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు.ఈ కార్యక్రమంలో మహ్మద్ క్యాప్ట్ మార్ట్ ఎండి మహ్మద్ ఇలియాస్ బుఖారితో పాటు ఎంఐఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**రికాబ్‌గంజ్ వస్త్రాల మార్కెట్‌లో...**

**చార్మినార్, జనవరి 26 ప్రభాతవార్త :** పాతబస్తీ రికాబ్ గంజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఫంకజ్‌కుమార్ ఆధ్వర్యంలో రికాబ్‌గంజ్‌లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి.ఫంకజ్‌కుమార్ అగర్వాల్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిం చారు. స్థానిక ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేశారు.లక్ష్మీ నారాయణ,ప్రియాంక అగర్వాల్‌లు పాల్గొన్నారు

**దేశ భక్తుల త్యాగాలను మరువలేం : పుస్తె శ్రీకాంత్**

**చార్మినార్,జనవరి 26 ప్రభాతవార్త :** దేశ భక్తుల త్యాగాలను మరువలేమని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్ అన్నారు.హుస్సేనీ ఆలంలోని ప్రొబెల్ స్కూల్‌లో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పుస్తె శ్రీ కాంత్ జాతీయ జెండాను ఎగురు వేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పవన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చార్మినార్ వద్ద...**

**చార్మినార్, జనవరి 26 ప్రభాతవార్త :** రాజీవ్‌గాంధీ సద్భావ నాయాత్ర స్మారక సమితి చైర్మన్ జి.నిరంజన్ 74వ గణతంత్ర దినోవాన్ని పురస్కరించుకుని చార్మినార్ వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కాంగ్రెస్ నాయకులు కన్నయ్యలాల్, జి.ఆనంద్, ఓం ప్రకాష్, రాజేష్ కుమార్, ముజాహిద్ హుస్సేన్, మూసాకాశిం, రాజుయాదవ్, వెంకటేష్ ముదిరాజ్, తిరుపతి చంద్రశేఖర్,హైదర్ జాఫ్రీ, అశోక్ రెడ్డి,సయ్యద్ ఇకా బ్ల్,డాక్టర్ రఫీ,ఎం.విజయ్ కుమార్,మామిడి కృష్ణ,జి.దినేష్,అస్కర్ అలీబేగ్, పురుషోత్తం, ధనీస్ తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ నియోజకవర్గంలో...**

**చార్మినార్,జనవరి 26 ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి,శివాజీ విగ్రహం దగ్గర, దుర్గానగర్, పద్మశాలి పురం, గగన్ పహాడ్, కాటేదన్, భవానీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రాంతాలలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురు వేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ దేశ భక్తుల త్యాగాలను మరువలేమన్నారు. పలువురు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాజేంద్రనగర్ విద్యుత్ డివిజనల్ కార్యాలయంలో...**

రాజేంద్రనగర్ విద్యుత్ డివిజనల్ ఇంజనీరు కార్యాలయంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవాలు జరిగాయి. తెలంగాణ విద్యుత్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,డిఇ పి.రత్నాకర్ రావు జాతీయ పతాకాన్ని ఎగురు వేశారు.ఈ కార్యక్రమంలో ఎడిఇ ఈశ్వర్ ప్రసాద్,జెఎఇ వేణు గోపాల్, శ్రీనివాస్, ఎఇ హరినాధ్ చారి, శ్రీనివాస్, ఉద్యోగులు నరేందర్, మనీరామ్, యాదయ్య, మల్లేష్, జానకి రాములు, సత్యనారాయణరెడ్డి, వినయ్, పలువురు పాల్గొన్నారు.

**చందానగర్‌లో...**

**గచ్చిబౌలి, జనవరి 26 ప్రభాతవార్త :** శేరిలింగంపల్లి మండల పరిధిలోని చందానగర్ ఈనాడు బ్యాంకు ఆధ్వర్యంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చందానగర్‌లోని ఈనాడు బ్యాంకు ముందు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. ఈ కార్య క్రమానికి ఈనాడు బ్యాంకు డైరెక్టర్లు, మేనేజింగ్ డైరెక్టర్ హాజరై మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బ్యాంకు సీనియర్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

**చార్మినార్ నియోజకవర్గంలో...**

**చార్మినార్, జనవరి 26 ప్రభాతవార్త:** చార్మినార్ నియోజకవర్గం పరిధిలోని ఫత్తర్‌గట్టి డివిజన్‌తో పాటు పలు ప్రాంతాలలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో బిఆర్ఎస్ ఇంఛార్జి మహ్మద్ సలావుద్దీన్ లోధీ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఎగురు వేశారు. పలువురు కార ్యక్రమంలో పాల్గొన్నారు.


జండా వందనం చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి

## వాడవాడల గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంజీవరెడ్డి నగర్, జనవరి 26, ప్రభాతవార్త :** సనత్‌నగర్ లైబ్రరీ వద్ద గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మీబాల్‌రెడ్డి విచ్చేసి జండాను ఎగురవేసి, జండా వందనం గావించారు. అనంతరం చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కొలను బాల్‌రెడ్డి, దయానంద్, జగపతిరాజు, శ్రీకాంత్, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**అమీర్‌పేట్‌లో...**


జండాను ఆవిష్కరించి వదనం చేస్తున్న మాజీ కార్పొరేటర్ శేషుకుమారి

74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమీర్‌పేట డివిజన్‌లో పలుచోట్ల గురువారం మాజీ కార్పోరేటర్ నామన శేషుకుమారి బిఆర్ఎస్ నేతలతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూతురు నరసింహ, కట్ట బలరాం, సుమిత్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

**బాపునగర్ గాంధీ విగ్రహం వద్ద...**


జండాను ఆవిష్కరిస్తున్న బాపు నగర్ బంజార వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

అమీర్‌పేటలోని బాపునగర్ గాంధీ విగ్రహం వద్ద బాపునగర్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు హరిసింగ్ జాదవ్ ఆధ్వర ంయలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపునగర్ సీనియర్ సిటీజన్స్ పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సంజీవరెడ్డి నగర్, జనవరి 26, ప్రభాతవార్త**

74వ గనతంత్ర దినోత్సవం సందర్భంగా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో అమీర్‌పేట బల్కంపేట ఎల్లమ్మ గుడి వద్ద ఉన్నటువంటి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం డివిజన్ అధ్యక్షుడు మోత్కుపల్లి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షులు రామేశ్వరం రమేష్ రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సీఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్‌బాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సిఆర్‌పిఎస్ నగర ఉపాధ్యక్షులు కురుమ మహేందర్, అమీర్‌పేట డివిజన్ అధ్యక్షులు మోత్కుపల్లి రమేష్, ప్రధాన కార్యదర్శి కొమ్ము కృష్ణ, ఉపాధ్యక్షులు వనం శ్రీనివాస్ రామేశ్వర రమేష్ ఆర్.శ్రీనివాస్ ముత్యాల సాయినాథ్, ఉదయ్‌కుమార్, రఘు, సతన్‌నగర్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి వి.నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివ శివాని మేనేజ్‌మెంట్ కళాశాలలో ముగిసిన సమన్వయ్ ఫెస్ట్

**పేట్‌బషీరాబాద్, జనవరి26 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి పేట్‌బషీరాబాద్‌లోని శివ శివాని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ రెండు రోజుల పాటు నిర్వహించిన 24వ సమన్వయ్ ఫెస్ట్ గురువారంతో ముగిశాయి.ఈ సమన్వయ్ ఫెస్ట్‌లో సుమారు 200 కళాశాలల నుంచి 1500మంది పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఐడీ ఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్, రీజనల్ హెడ్ రామకృష్ణ శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులు అవకాశాలకై ఎదురుచూడకుండా పరిశ్రమల స్థాపకు కృషి చేయాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఏ రంగంలో ఉన్నా, ఎక్కడ పని చేస్తున్నా మన మూలాలను మరవకూడదన్నారు.ఈ ఫెస్ట్‌కు విశిష్ట అతిధిగా విచ్చేసిన మ్యూజిక్ డైరెక్టర్ ఎన్.ఎస్.ప్రసు మాట్లా డుతూ జర్నలిస్టుగా వృత్తిని ప్రారంభించి మ్యూజిక్‌పై మక్కువతో సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టానని,మ్యూజిక్ ఎంతోఉల్లాసాన్ని, ఉత్సాహన్ని కలిగిస్తుందన్నారు. ఇటీవల ప్రకటించిన గోల్డెన్ గ్లోబ్ అవార్డు ఆర్ఆర్ఆర్ నాటు నాటు పాటకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఫెస్ట్‌లో మొత్తం 10 ఈవెంట్లు నిర్వహించగా శ్రేష్ఠ ది యంగ్ మేనేజర్ ఈవెంట్‌లో గెలుపొందిన ఐసీబీఎం ఎస్‌బీఈ కళాశాలకు చెందిన విద్యార్థికి ఎలక్ట్రిక్ బైకును బహుకరించారు. మరొక ఈవెంట్ సర్తాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని ఐసీబీఎం ఎస్‌బీఈ కళాశాల విద్యార్థులు గెలుపొంది ట్రోఫీని అందుకున్నారు. వివిధ ఈవెంట్లలో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలను అతిధులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ అధితి భావరాజు, కళాశాల వైస్ ప్రెసిడెంట్ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా.శైలేష్‌సంపతి, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి, డైరెక్టర్ డా.ఎస్.వీ. రమణారావు, తిరుమల్‌రెడ్డి, చైతన్య, బాలాంజిరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్‌పిఎస్ఎఫ్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

**తార్నాక, జనవరి 26 ప్రభాతవార్త:** మౌలాలీలోని ఆర్‌పిఎస్ఎఫ్ ఆవరణలో ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ డిఆర్ఎం అభయ్‌కుమార్ గుప్త పాల్గొని జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం అభయ్‌గుప్తా మాట్లాడుతూ రైల్వే ఆస్తుల పరిరక్షణలో ఆర్పీఎస్ఎఫ్ సిబ్బంది పాత్ర ఎంతో ఉందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం కలిగిన దేశం మనదన్నారు. ప్రతి ఒక్కరు రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన భాధ్యత మనందరిపై ఉందన్నారు. ఉమన్ వెల్ఫేర్ ఎంపవర్ మెంట్ సెంటర్‌ను డిఆర్ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్పీఎస్ఎఫ్ సిబ్బంది పెరేడ్, మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. సిబ్బంది పిల్లలతో ఫ్యాన్సీ డ్రెస్, కాంపిటేషన్ వివిద క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెవంత్ బెటాలియన్ ఆర్‌పిఎస్ఎఫ్ కమాండింగ్ ఆఫీసర్ ఎస్.ఎన్.ఒజా, అసిస్టెంట్ కమాండెంట్లు (ఐపిఎం) డి.శ్రీనివాస్‌రావు, శ్రీవాస్తవ, ప్రశాంత్ చౌదరి, సిబ్బంది వి.శన్ముగమ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

**బిర్లామందిర్‌లో...**

**నాంపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** భారతదేశ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదర్శనగర్‌లోని బిర్లామందిర్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తిరుమల బ్యాంక్ చైర్మన్ నంగునూరి చంద్రశేఖర్, ఆలయ అధికారులు శర్మ తదితరులతో కలిసి భారత జాతీయ జెండాను ఎగురవేసి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ప్రసంగించారు.

## సమగ్ర సమాచార రైతన్న డైరీ ఆవిష్కరణ

**నాంపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన పంటలసాగుపై సేంద్రీయ, రసాయనిక ఎరువుల ఉపయోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలతో కూడిన వ్యాసాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవడానికి, రైతులకు అసవరమైన అవగాహన, చైతన్యం కల్పించే సమగ్ర సమాచారంతో 2023 రైతన్న డైరీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ఉపాధ్యక్షులు ప్రభులింగం, రామకృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు తోకల రామిరెడ్డి, నాయక్, సత్తయ్య, చంద్రయ్య, కొండారెడ్డి, సుధాకర్‌గౌడ్, రాజు, వెంకటయ్య, మహిళా రైతులు యమునరెడ్డి, అరుణ, శకుంతలరెడ్డి, వినోద, లక్ష్మీ, గౌరమ్మ తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగించారు. డైరీతోపాటు ప్రతినెలా ప్రచురితమయ్యే రైతుపథం ద్వారా రైతాంగం ఎదుర్కొంటున్న పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు రైతాంగాన్ని సన్నద్ధం చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆమె వివరించారు.

## సూరారం ప్రెస్‌క్లబ్‌లో గణతంత్ర దినోత్సవం వేడుకలు

**జీడిమెట్ల, జనవరి 26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సూరారం ప్రెస్‌క్లబ్ భవనం వద్ద టీయూడబ్ల్యూజె (ఐజెయూ) ఆధ్వర్యంలో గురువారం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజె(ఐజెయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, కుత్బుల్లాపూర్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కోటగడ్డ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయిబాబా, ప్రెస్‌క్లబ్ గౌరవ సలహాదారుడు ముచ్చర్ల లాలయ్య, ఉపాధ్యక్షులు కల్కి మూర్తి, రాజేందర్, గ్రంధాలు, కోశాధికారి శేషారెడ్డి, జాయింట్ సెక్రెటరీ ఎల్లంపల్లి నర్సింహులు, దత్తు, లక్ష్మణ్ కార్యవర్గ సభ్యులు నాగబాబు, శ్రీధర్, రంజిత్, పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాలలో ముగిసిన టెక్‌ఫెస్ట్

**నిజాంపేట్, జనవరి 26ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి వీఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో 23వ వార్షికసాంకేతికోత్సవం ఘనంగా ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా సి-డాక్ హైదరాబాద్ సంస్థ సంచాలకులు పీ.ఆర్.లక్ష్మీ ఈశ్వరీ,స్కైరూట్ ఏరోస్పేస్ ముఖ్య సలహాదారు డా.ఎ.శుభానందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి లక్ష్మీ ఈశ్వరి మాట్లా డుతూ విద్యార్థులు మౌలిక పరిజ్ఞానాన్ని సముపార్జించుకొని దానిని ఆచరణలో అభ్యసిస్తేనే అభివృద్ధి చెందుతారన్నారు. అనంతరం కళాశాల పరిశోధన డీన్ డా.శుభా నందరావు మాట్లాడుతూ స్కైరూట్ ఏరోస్పేస్ స ంస్థ నింగిలోకి ఉపగ్రహన్ని పంపిన తొలి ప్రైవేటు సంస్థగా ఎదిగిన వైనాన్ని విద్యార్థులకు వివరించారు. ప్రతి విద్యార్థిలోను సృజనాత్మక శక్తి ఉంటుందని, తమచుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనిస్తే కొత్త కొత్త ఆవిష్కరణ లకు ప్రేరణ లభిస్తుందన్నారు. అనంతరం కళాశాల క్రెసెండో, నృత్యతరంగ్, లైవ్‌వైర్ విద్యార్థి కూటములు ప్రదర్శించిన సంగీత, నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల బృందాలు తయారు చేసిన రేస్‌కార్లు, కాన్సెప్ట్‌కార్లు, హైబ్రిడ్ బైకులను ప్రదర్శించారు. ఈ సదస్సులో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.

## రాజ్యాంగసూత్రాలను ధ్వంసం చేస్తున్న బిజెపి

**నాంపల్లి, జనవరి 26 ప్రభాతవార్త :** ప్రజానీకాన్ని అణచివేసి నియంతృత్వ ధోరణులతో మెజారిటీ రాజ్యాన్ని నిర్మించడానికి బిజెపి భారత రాజ్యాంగ సూత్రాలను తుంగలోతొక్కుతూ నిర్వీర్యం చేస్తుందని సిపిఐ సీనియర్ నాయకురాలు పడాల నళిని ఆరోపించారు. మోదీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ ఆలోచనలను,. మనుస్మృతి, మధ్యయుగ తిరుగమన ఆలోచలను దేశంపై రుద్దడానికి అధికారాన్ని ఉపయోగించుకొంటుందని భారత 74వ గణతంత్ర దినోత్సవాన్ని సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్ సత్యనారాయణరెడ్డి భవన్ వద్ద నళిని త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగిస్తూ దళితులు, గిరిజనులు, పేదల హక్కులు కలిగిఉండడాన్ని బిజెపి జీర్ణించుకోవడం లేదని, శ్రామిక ప్రజలను, మతపరమైన, భాషా మైనార్టీలను అణచివేసేందుకు బహుముఖ దాడులుచేస్తోందని ఆమె ధ్వజమెత్తారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఈ.టి.నరసింహ మోదీ సర్కార్ నియంతృత్వ ధోరణి, వినాశకర ఆర్థిక విధానాలు, హింసాత్మక మతతత్వ భావజాలానికి వ్యతిరేకంగా ప్రగతిశీల, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐనాయకులు స్టాలిన్, వి.ఎస్.బోస్, జి.చంద్ర మోహన్‌గౌడ్, పి.ప్రేమ్‌పావని, బి.వెంకటేశం, కె.ధర్మేందర్, శ్రీకాంత్ సత్య, ఎఐఎస్ఎఫ్ కళ్యాణ్, సత్యప్రసాద్ పాల్గొన్నారు.

## రవీంద్రభారతి ప్రాంగణంలో ఘనంగా జెండావందనం

**రవీంద్రభారతి, జనవరి 26 ప్రభాతవార్త :** గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలోని తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలంగాణ సంగీత నాటకఅకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో జెండావిష్కరణోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సాహిత్య అకాడమీ అధ్యక్షుడు జూలూరు గౌరీశంకర్, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, సంగీతనాటక అకాడమీ అధ్యక్షురాలు దీపికారెడ్డి, అకాడమీ కార్యదర్శి డా. బాలాచిర, కోట్ల వెంకటేశ్వరరెడ్డి, సిబ్బంది, పలువురు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు.

## బిజెపి నేత సత్యనారాయణ మృతి పట్ల సంతాపం

**చార్మినార్,జనవరి 26 ప్రభాతవార్త :** పాతబస్తీ దూద్‌బౌలికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు డి.సత్యనారాయణ (60) మృతి పట్ల పలువురు బిజెపి నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.భాగ్యనగర్ జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్న డి.సత్యనారాయణ గుండె పోటుతో గురువారం తెల్లవారు జామున మృతి చెందారు.కాగా సీనియర్ బిజెపి నాయకులు డి.ఆనంద్ గుప్తా, వెంకటాచలం, ప్రశాంత్, నిరంజన్, కుమార్, శశిరాజ్, అజయ్‌తో పాటు పలువురు నాయకులు దూద్‌బౌలిలోని సత్యనారాయణ పార్థివ దేహంపై పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులు అర్పిచారు.ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి మాజీ కార్యవర్గ సభ్యులు డి.ఆనంద్ మాట్లాడుతూ ముప్పై ఐదు సంవత్సరాలు పాటు సత్యనారాయణ పార్టీ కోసం సేవ చేశారని ఆయన మరణం పార్టీకి తీరని లోటు అని తెలిపారు.మరణించిన సత్యనారాయణకు భార్య,ముగ్గురు కుమార్తెలు,కొడుకు కలరు.

## కారు, బుల్లెట్ ఢీ.. యువకుడి దుర్మణం

**ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :** బుల్లెట్ పై వస్తున్న ఒక వ్యక్తిని కారు ఢీకొనడంతో తీవ్ర గాయాలకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్‌కు చెందిన అన్నపురెడ్డి నరసింహారెడ్డి 47 ఈనెల 23న మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో తన బుల్లెట్ వాహనంపై చిలుకానగర్ నుంచి ఉప్పల్ వైపు వస్తుండగా ఉప్పల్ శ్రీనివాసా హైట్స్ వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ద్విచక్ర వాహనం వెనుక కూర్చున వాచ్‌మెన్ స్వల్ప గాయాలుకాగా, నరసింహారెడ్డి తలకు తీవ్ర గాయాలుకాగా, కుడి కాలు విరిగింది. దీంతో వెంటనే సమీపంలోని టిఎక్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా సీరియస్‌గా ఉండడంతో కిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


పాతబస్తీ దారుషిఫాలో జరిగిన 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సీనియర్ బిజెపి నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ పాల్గొన్నప్పటి చిత్రం
(చార్మినార్,ప్రభాతవార్త )

CLASSIFIEDS
వార్త VAARTHA CLASSIFIEDS

పేరు మార్పు
★ నేను, మునగాల పద్మ భర్త: లేట్ వాల మధుసూదన్‌రావు నివాసం: ఇం.నం. 1-5-858, (పాత నం.5-28/2), మారుతీనగర్, కొత్తపేట్, హైదరాబాద్-60 ఇక మీదట నా పేరును వాల మాధవిగా మార్చుకొనుచున్నాను.

CHANGE OF NAME
★ I, MOHAMMED ABDUL HAQ SIDDIQUI, R/o.18-1-350/11/67, Gulshan Iqbal Cly, HYD, T.S, changed my child name from ABDUL LATEEF SIDDIQUI to MOHAMMED ABDUL LATEEF SIDDIQUI.

★ I, BAKHITA MUSALLEM SALEH MOHAMMED AL AMERI, R/o.13-1-1233/ 48/1, Natraj Nagar, Tappachabutra, Hyd-06. T.S. HAVE TO CHANGE NAME BAKHITA MUSALLEM SALEH ALQAMDA ALAMERI, W/o.MAZHAR MOHAMMED.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు


జాతీయ జెండాను ఎగురవేసిన తీగల కృష్ణారెడ్డి


బహుమతులు పంపిణీ చేస్తున్న మేయర్ పారిజాత


త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన కమీషనర్ నాగేశ్వర్


జెండా ఆవిష్కరించిన ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి


జెండాను ఆవిష్కరిస్తున్న చల్లా నర్సింహారెడ్డి


వేడుకల్లో పాల్గొన్న కొలన్ శంకర్‌రెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని మీర్‌పేట్, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్‌పల్లి మున్సిపాలిటీల్లో 74వ గణ తంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మీర్‌పేట్‌మేడిబౌలిలోని టికెఆర్ ఇంజనీరింగ్ కాలేజీ క్యాంపస్‌లో మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే, టికెఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీఛైర్మన్ తీగల కృష్ణారెడ్డి జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ తీగల హరినాథ్‌రెడ్డి, ట్రెజరర్ తీగల అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు జాతీయజెండా ఎగురవేశారు. కార్యక్రమంలో మేయర్ ముదావత్ దుర్గదీప్‌లాల్‌చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. జిల్లెలగూడ ఆర్‌సిఐ రోడ్డులోని మంత్రి సబితారెడ్డి క్యాంపు కార్యాలయంపై మేయర్ దుర్గ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మీర్‌పేట్, జిల్లెలగూడ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మంద మల్లమ్మ చౌరస్తా వద్ద జరిగిన కార్యక్రమానికి హాజరైన రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. లెనిన్‌నగర్‌లోని బాలాపూర్ మండల సిపిఐకార్యాలయంవద్ద పార్టీ జాతీయ నాయకుడు, మాజీ ఎంపి అజీజ్‌పాష త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మీర్‌పేట్ పిఎస్‌లో ఇన్స్‌పెక్టర్ మద్ది మహేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా పలువురు ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

**బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో..** బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని వివిధ డివిజన్లలో మేయర్ చిగిరింత పారిజాతనర్సింహారెడ్డి జాతీయ జెండాలను ఎగురవేశారు. అదే విధంగా నాదర్‌గుల్‌లోని భాగ్యనగర్ సొసైటీ కార్యాలయం వద్ద ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. బడంగ్‌పేట్ జిల్లా కేంద్ర గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో ఛైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా డైరెక్టర పంతంగి మాధవి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. బాలాపూర్, సాయినగర్ తదితరప్రాంతాల్లో రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు కొలన్ శంకర్‌రెడ్డి, బడంగ్‌పేట్‌లో మహేశ్వరం నియోజకవర్గ బిఎస్‌పి అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. బడంగ్‌పేట్ 26వ డివిజన్‌లో బిజెపి ఇంఛార్జి జక్కిడి మంజుల జంగారెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. కుర్మల్‌గూడలోని జిల్లా ఎంసిపిఐయు కార్యాలయం వద్ద జిల్లా కార్యదర్శి బొద్రమోని పురుషోత్తం జాతీయ జెండాను ఆవిష్కరించారు. నాదర్‌గుల్ ఎంవిఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ప్రిన్సిపాల్ కనకదుర్గ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

## బిఆర్ఎస్ పాలనలో కుంటు పడిన రాష్ట్రాభివృద్ధి : మల్‌రెడ్డి రంగారెడ్డి


హాత్ సే హాత్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర చేస్తున్న రంగారెడ్డి

**అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 26 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని టిపిసిసి ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. టిపిసిసి ఇచ్చిన పిలుపులో భాగంగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమంలో బుధవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని బండరావిరాల, చిన్నరావిరాల గ్రామాల్లో మల్‌రెడ్డి రంగారెడ్డి పాదయాత్ర తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని గ్రామ పంచాయతీకి రావాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం వారి ఖజనాలో వేసుకుంటూ ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి గ్రామాల అభివృద్ధిని మరిచి అక్రమ దందాలకు పాల్పడుతూ బంగారు ఖనిజాలలో పెట్టుబడులు పెడుతున్నారని అన్నారు. బండరావిరాలగ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మైనింగ్ సమస్యలను పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు ఇచ్చిన 60 గజాల ఇళ్ల పట్టాలను రద్దు చేసి డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిం చారని, ఈ ఇళ్లలో 10 శాతం గ్రామస్థులకు ఇచ్చి 90 శాతం గ్రేటర్ ప్రాంతంలోని ప్రజలకు ఇస్తానని అనడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే మైనింగ్ సమస్యను పరిష్కరించి, డబుల్ బెడ్ రూం ఇళ్లను గ్రామస్థులకు ఇచ్చిన అనంతరం పక్క గ్రామాల ప్రజలకు ఇస్తామని, గ్రేటర్ ప్రజలకు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. గ్రామంలో ఇతర పార్టీలకు చెందిన నాయకులు అభివృద్ధిని ఆకాంక్షించాలని, పార్టీలను పక్కకు పెట్టి అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్‌గౌడ్, ఎంపిపి బూర రేఖమహేందర్‌గౌడ్, జడ్పీటిసి బింగి దేవదాసుగౌడ్, ఉపాధ్యక్షుడు కొలను శ్రీధర్‌రెడ్డి, నాయకులు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, చామ కృష్ణారెడ్డి, చామ రాంరెడ్డి, జక్క రాంరెడ్డి, జక్క సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## అభయ సాయిబాబా ఆలయ పునర్నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన


భూమి పూజ చేస్తున్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 26వ డివిజన్ అల్మాస్‌గూడ తిరుమలనగర్‌లో శ్రీ అభయ సాయిబాబా మందిర పునర్నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి ఆలయ పునఃనిర్మాణపనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన గావించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, మీర్‌పేట్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బడంగ్‌పేట్ కార్పొరే షన్ కార్పొరేటర్లు బోయపల్లి దీపిక శేఖర్‌రెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, సూర్లగంటి అర్జున్‌లతో పాటు ఆలయ కమిటీకి చెందిన పుల్లారెడ్డి, లాల్ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు


బ్రహ్మోత్సవాల్లో యాగం నిర్వహిస్తున్న అర్చకులు

**ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :** ఉప్పల్‌లోని సుప్రసిద్ధ శ్రీ కరిగిరి వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈనెల 25వ తేది నుంచి 29 వరకు జరిగే ఈ ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారిని ప్రతి రోజు ప్రత్యేకంగా అలంకరణ చేస్తున్నారు. ఆలయ ధర్మకర్తలు శ్రీమాన్ శ్రీనివాసాచార్యులు, ప్రధానాచార్యులు శ్రీమాన్ వెంకటేశ్వరాచార్యులు తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉత్సవాల్లో ప్రతిరోజు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉదయం స్వామివారికి అంకుర్పాణము, ధ్వజారోహణము, సాయంత్రం గరుడసేవ, ఈనెల 27న గజవాహన సేవ, సాయంత్రం అశ్వవాహనసేవ, 28న ఉదయం సూర్యప్రభాసేవ,శ్రీనివాస కల్యాణం, సాయంత్రం చంద్రప్రభాసేవ, ఈనెల 29న సుదర్శన హోమం, హనుమదవాహన సేవ, సాయంత్రం తిరువీధి దివ్య విమాన రథోత్సవం, ఈనెల 30న పూర్ణహుతి, చక్రతీర్థం, సాయంత్రం పుష్ప యాగం, శేషవాహన సేవ, శృంగార దోలోత్సవం నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.

## బిజెపి, బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం ప్రజల ముందు పెడతాం: రాంరెడ్డి


గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న మల్‌రెడ్డి రాంరెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 26 ప్రభాతవార్త :** బిజెపి బీఆర్ఎస్ పార్టీల వ్యవహారం పూర్తిగా ప్రజల ముందు పెడతామని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మల్‌రెడ్డి రాంరెడ్డి పేర్కొన్నారు. చైతన్యపురి డివిజన్‌లో అల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు టిపిసిసి ఆదక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు భారత్ జోడో యాత్ర కొనసాగింపుగా బుధవారం జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం దేశ వ్యాప్తంగా కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో హాత్ సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. రాహుల్ గాంధీ సందేశం, టిఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలపై విడుదల చేసిన ఛార్జ్ షీట్ కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని ప్రధాని మోడీ అప్పుల పాలు చేశారని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేకుండా చేశారని ఆరోపించారు. మోడీ అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, బాబుగౌడ్, శిశిధర్ రెడ్డి. సురేందర్ రెడ్డి, శ్యామ్‌చరణ్‌రెడ్డి, జైపాల్ రెడ్డి మంజులరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, రమేష్, జనిబాయ్, సౌమ్యరెడ్డి పాల్గొన్నారు.

## ఆర్‌కెపురంలో హత్ సే హత్ జోడో యాత్ర


కరపత్రాలు పంపిణీ చేసిన దేప భాస్కర్ రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** ఆర్‌కెపురం డివిజన్ పరిధిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి, హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తి దెబ్బతినేలా కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో కేసిఆర్ పాలన సాగుతోందని ఆరోపించారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే హాత్‌సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. యాత్రలో ఇంటింటికీ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్నీ వర్గాలకు జరిగిన లబ్ధి గురించి వివరించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపునకు ప్రజల మద్దతు కూడగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధు, గట్ల రవీంద్ర, తలాటి రమేష్, నానవాల జ్ఞానేశ్వర్ యాదవ్, ఎన్ఎస్‌యుఐ శివ, పెద్దవూర సైదులు, శేఖర్‌ముదిరాజ్, బొడ్డుపల్లి మహేందర్, కళ్యాణ్, పగుడాల శ్రీశైలం, ప్రేమ్ నాయక్, సలీం, ఆనంద్, భాస్కర్‌నాయక్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో శిలాఫలకాల వద్ద కాంగ్రెస్ నేతల నిరసన


చిలుకానగర్‌లో శిలాఫలకాల వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని చిలుకానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలని కోరుతూ ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఆధ్వర్యంలో శిలాఫలకాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల్ల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి తౌఫిక్, సీనియర్ కాంగ్రెస్ నేతలు బోరంపేట కృష్ణ, అకారపు అరుణ్‌కుమార్, లింగంపల్లి రామకృష్ణ, అమేశ్వరి, డివిజన్ అధ్యక్షుడు కొంపల్లి బాలరాజు, కాలేరు నవీన్, బాకారం లక్ష్మణ్, డివిజన్ అధ్యక్షురాలు సుశీల, యూత్ అధ్యక్షుడు సత్యం, ఒర్పు పెంటయ్య, బూర్గుల రమేష్‌గౌడ్, నల్లవెల్లి మహేందర్, మంచాల రఘు, వల్లపు శ్రీకాంత్‌యాదవ్,అమర్,నాగారం వెంకటేష్, యోగి, గౌస్, శంకర్, సురేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో ప్రజాప్రతినిధుల మధ్య విబేదాల కారణంగా అభివృద్ధి పనులు నిలిపివేయడం సబబు కాదన్నారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు. దీనిపై కాంగ్రెస్ పార్టీ ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీలో గణతంత్ర వేడుకలు


వందన సమర్పణ చేస్తున్న సత్తయ్య తదితరులు


జెండా ఎగురవేసిన ఆర్డీఓ వెంకటచారి తదితరులు


జెండా ఎగురవేసిన ఛైర్‌పర్సన్ అనురాధ తదితరులు

**తుర్కయాంజల్, జనవరి 26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా తుర్కయాంజల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో డిసిసిబి వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య రైతు సేవ సహకార బ్యాంకు డైరెక్టర్లతో కలిసి బి.యన్. రెడ్డినగర్ కోహెడలలో పతాకావిష్కరణ చేసారు. అదేవిధంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపట్నం ఆర్టీవోకార్యాలయం ముందు ఆర్డీవో వెంకటాచారి, అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి జెండావిష్కరణ చేసారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన గణతంత్ర దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి హాజరై కౌన్సిలర్లు, అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్, సాబేర్ ఆలీ కౌన్సిలర్లు, కార్యాలయ సిబంది తదితరులు పాల్గొన్నారు.

## అజ్మీర్ దర్గాకు చాదర్‌ను సమర్పణ కార్పోరేటర్ పన్నాల

**నాచారం, జనవరి 26 ప్రభాతవార్త:** మల్లాపూర్ డివిజన్ బీఆర్ఎస్ మైనార్టీవిభాగం అధ్యక్షులు ఎండి.బాసిత్‌ఖాన్ ఆధ్వర్యంలో అజ్మీర్ దర్గాకు వెళ్లుతున్న సందర్భంగా కార్పోరేటర్లు పన్నాల వేవేందర్ రెడ్డి, కార్పోరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ చేతుల మీదుగా బాసిత్‌ఖాన్‌కు చదార్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి అల్తాఫ్, ఖాసీం, మునీర్, శర్ఫుద్దీన్, రషీద్, తండా వాసు గౌడ్, పైళ్ల ప్రవీణ్, హుస్సేన్, ముజీబ్, ఉమర్, అబ్బాస్, హఫీజ్, రెహ్మాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

### వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్లలో ...


వందన సమర్పణ చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి


జెండాను ఎగురవేస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి


వందన సమర్పణ చేస్తున్న లక్ష్మీప్రసన్న తదితరులు


జాతీయ జెండాను ఎగురవేస్తున్న అరవింద్‌రెడ్డి

**వనస్థలిపురం, జనవరి 26 ప్రభాతవార్త:** వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వనస్థలిపురంలోని ఇస్లామిక్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసారు. అదేవిధంగా బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని వివేకానందనగర్ కాలనీ, సాహెబ్‌నగర్ ప్రభుత్వ పాఠశాల, బిఎన్‌రెడ్డినగర్ ఫేజ్-3, శ్రీరాంనగర్, బాలాజీనగర్, ఎస్‌కెడినగర్,వైదేహినగర్, పద్మావతినగర్ బ్యాంక్ కాలనీ, శ్రీ శ్రీనివాస కాలనీ తదితర ప్రాంతాల్లో డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, జాతీయ జెండాను ఎగురవేసారు. బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ జాతీయ జెండాను ఎగురవేసారు. కార్యక్రమాల్లో కాలనీల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉప్పల్ సర్కిల్‌లో...


జెండా అవిష్కరణలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్, కార్పొరేటర్ శ్రీవాణి తదితరులు


ఉప్పల్ సర్కిల్ కార్యాలయం వద్ద జెండా అవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి, బి.లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు బన్నాల గీత, చేతన ఇతర నాయకులు


జెండా అవిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్


జెండా అవిష్కరణలో పాల్గొన్న పరమేశ్వర్‌రెడ్డి, రజితరెడ్డి, మేకల శివారెడ్డి, గ్రామ పెద్దలు

**ఉప్పల్, జనవరి 26 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉప్పల్‌మున్సిపల్ కార్యాలయంవద్ద ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, డిసి అరుణకుమారి, బిఆర్ఎస్ నేత బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బన్నాల గీత ప్రవీణ్, ఉప్పల్ రెవెన్యూ కార్యాలయంవద్ద తహసీల్దార్ ఎం.గౌతమ్‌కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎసిపి నరేష్‌రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆర్.గోవిందరెడ్డి, ట్రాఫిక్ సిఐ పార్ధసారధి, మక్బూల్‌జానీ,చిలుకానగర్‌డివిజన్‌లో కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, ఉప్పల్ డివిజన్‌లో కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి, రామంతాపూర్ డివిజన్‌లో మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్, హబ్సిగూడలో స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన, లక్ష్మారెడ్డికాలనీలో టిఆర్ఎస్‌నేత మేకల హనుమంతరెడ్డి, హబ్సిగూడలో కాంగ్రెస్ పార్టీ నేత రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలు అవిష్కరించారు. అదే విధంగా ఉప్పల్ టిడిపి కార్యాలయం వద్ద టిడిపి సీనియర్ నాయకులు కందికంటి అశోక్‌కుమార్‌గౌడ్, ఉప్పల్ భారత్ యూత్ క్లబ్ వద్ద అధ్యక్షుడు బజారు అర్జున్‌గౌడ్ జెండా అవిష్కరించారు.

### సికింద్రాబాద్ నియోజకవర్గంలో...


జెండాను ఆవిష్కరిస్తున్న ఆదం సంతోష్ తదితరులు

**తార్నాక, జనవరి 26 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వారాసిగూడ, సితాఫల్‌మండి, మాణికేశ్వరీనగర్, తార్నాక, పార్శిగుట్ట, మహ్మద్‌గూడ, అడ్డగుట్టతో పాటు పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఘనతంత్ర దినోత్సవ వేడుకల్లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆదం సంతోష్‌కుమార్ పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్, జయరాజ్, లింగారెడ్డి, రాంలాల్, అబ్దుల్, ఎల్ఎల్‌బి శ్రీనివాస్, చలం, శ్రీను రెడ్డి, చక్రం తదితరులు పాల్గొన్నారు.

### కొత్తపేట డివిజన్‌లో...


బహుమతులు అందజేస్తున్న లింగాల నాగేశ్వరరావు


అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా కొత్తపేట డివిజన్‌లో ఎల్బీనగర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లింగాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కొత్తపేట గాంధీ బొమ్మవద్ద, న్యూమారుతినగర్, ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్, ఓల్డ్ మారుతినగర్ చౌరస్తా, మారుతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్, మారుతినగర్, ప్రజానివాస్ పేస్ , మోహన్‌నగర్ తదితర ప్రాంతాలలో లింగాల నాగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. సంక్రాంతి ముగ్గుల పోటీలో గెలుపొందిన విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర వేడుకల్లో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

### పెద్ద అంబర్ మున్సిపాలిటీ, హయత్‌నగర్ డివిజన్లలో..


పెద్దఅంబర్‌పేటలో ఘనతంత్ర వేడుకల్లో కమిషనర్ సత్యనారాయణరెడ్డి , ఛైర్‌పర్సన్ స్వప్న


ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ప్రదర్శన


వేడుకలకు హాజరైన కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, జనవరి 26 ప్రభాతవార్త:** ఘనతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కమిషనర్ సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న, వైస్ ఛైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, మున్సిపల్ డీఈఈ అశోక్ కుమార్, మేనేజరు నాగేంద్రబాబు, శానీటరీ ఇన్‌స్పెక్టర్ హరి కుమార్, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**హయత్‌నగర్‌లో...** హయత్‌నగర్‌లోని వార్డు కార్యాలయంతో పాటు ఆయా కాలనీలలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. హయత్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతదేశపు ఔట్‌లైన్ లాగా విద్యార్థుల ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

### మలక్‌పేట నియోజకవర్గంలో...


జాతీయజెండాను ఎగురవేస్తున్న బాలకృష్ణయాదవ్


జెండాను ఎగురవేస్తున్న ఛైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి


జెండాను ఎగురవేసిన చెకోలేకర్ శ్రీనివాస్


జెండా ఎగురవేసిన మక్బూద్ అహ్మద్, బొల్లు కిషన్


జాతీయ జెండాను ఎగురవేస్తున్న భరత్‌రెడ్డి


జెండాను ఎగురవేసిన ఎండి శైలజ, వాసుదేవరెడ్డి


జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బలాల


జెండాను ఎగురవేసిన కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జనవరి 26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవవేడుకల సందర్భంగా మలక్‌పేట పల్టాన్‌లో మాజీ ఛైర్మన్ జి. బాలకృష్ణయాదవ్, మూసారాంబాగ్ నోబుల్ విద్యాసంస్థల వద్ద కళశాలల ఛైర్మన్ ఆర్.రాజేశ్వర్‌రెడ్డి, సలీంనగర్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాల్లో టిపిసిసి ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్, అదే విధంగా మలక్‌పేటనియోజకవర్గంలోని గడ్డిఅన్నారం వద్ద, ఎల్‌సిహెచ్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఎమ్మెల్యే అహ్మద్ బలాల ముఖ్య అతిథిగా హాజరై జెండావిష్కరణ జరిపారు. ఈ కార్య క్రమంలో అధ్యక్షుడు బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి సూర్యం, సలహాదారుడు సి.వెంకటేశం, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. సలీంనగర్‌లోని పెన్షనర్స్ కార్యాలయంవద్ద అధ్యక్షుడు మారం భరత్‌రెడ్డి, బొల్లు కిషన్‌ఆధ్వర్యంలో మలక్‌పేట సూపర్ బజార్‌వద్ద సెట్విన్ మాజీఛైర్మన్ మక్బూద్ అహ్మద్, వికలాంగుల సంక్షేమ శాఖ కార్యాలయం వద్ద ఎండి శైలజ, ఛైర్మన్ వాసుదేవరెడ్డి, మూసారాంబాగ్ డివిన్‌లోని పలు ప్రాంతాల్లో కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి, మూసారాంబాగ్ బ్రిలియంట్ విద్యాసంస్థల వద్ద ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, అదే విధంగా ఆజంపుర బిఆర్ఎస్ కార్యాలయం వద్ద మలక్‌పేట నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.